స:—ఛీ- ఛీ- ఛీ- కాదు.

స—కాళపోయిన పోనిండు తమతో కొన్ని విషయములు మాట్లాడవలసియున్నది. వక పావు గంట కాలమాగగలరా ?

స:—కొంత సేపయిన పిమ్మట మాట్లాడ కూడదా ?

స:—యిప్పుడే మాట్లాడదలంచితిని. కాబట్టి కొంతసేపు నాయందు దయవుంచి వుండవలెను.

స:—ఆ - చెప్పుము.

స:—చెప్పినను మీరు వినరు అయినప్పటికి చెప్పక తప్పదు.

స:—అబ్బ ! ఆసోది యింతేయు నెందులకు? చెప్పరాదా ?

స:—చెప్పుచుండగానే త్వరపడెదరేల ? మీరు ప్రతిదినము ఎక్కడికి వెళ్ళుచుంటిరి.

స:—షికారునకు

స:—పిల్లిపాలు త్రాగుచుండగా ఎవరు చూచుటలేదనుకొనుట భావ్యముకాదు. లోకులు కాకులను సామెత తెలిసియుండియుకూడ బొంకెదరేల ? మీరు అట్లుప్రేమించుటతగునా? దాని ప్రేమకుశ్చిత ప్రేమ - ప్రేమయననేమో దానికి తెలిసియున్నగదా ? కృత్రిమ ప్రేమ కృూరమిళితమగు ప్రేమ. నిజమగు ప్రేమకును హీనజాతి కులటయగు వేశ్యలకును చాలా దూరము.

స:—అబ్బ ! యిప్పుడు ఈచదువంతేయు అనవసరము. చెప్పదలచినదేమి చెప్పుము.

స:—చెప్పదలచినదేమున్నది. శతకోటి మాయ వేషముల జూపుచు అస్త్రలాఘవము సేయుచు కనుకట్టుగట్టుచు హేయముగ జీవయాత్రసాగించు "కాంత" బొమ్మలను వలలోవేసుకొనెను.

స:—ఈపిచ్చి దురభిప్రాయమును పోగొట్టుకొనుము. ఇప్పుడే వచ్చెదనని ఆమెను వదలించుకొని పోయెను.

ఆహా ! ఏపవిత్ర దేశమున తమ పాతివ్రత్య మహిమచే మృత్యుదేవతను గూడా ధిక్కరించి జయమొందిన సీలవతు లుద్భవించిరో, ఏపవిత్ర దేశమున పురుషులను కన్నెత్తియైన చూడని పరమపవిత్రులగు పద్మాననలుండిరని దేశదేశములవారు చెప్పుకొనుచుండిరో, అట్టి భాగ్యవంతమగు భారతదేశమున నాయీకులాంగనానందోద్యానవనమున కుఠారములగు పణ్యాంగనలుండిరి? యీజాతి నుజూచి యెందరు సుందరులు బొందనబడుచు డిరి. యీయపార పారావార ధారుణీతలంబున నెందరు హాయిందవ సుందరీమణులు నిజనాయకులధర్మన మపేక్షించి అల్లాడుచుండిరో ! ప్రాణపతులతో నోరార మాటలాడుటకైన నోచుకొన కెందర రవిందాననలు కన్నీరు మున్నీరుగా నేడ్చుచుండిరో యని తలచుచు ఆమె ఆత్మహత్య గావించుకొనెను.

## మాఆవిడ కుక్కపిల్లసరదా

వి. వి. యస్. ఆర్. హనుమంతరావుగారు.

మాఆవిడకి కుక్కపిల్లని పెంచడం అంటే చాలా సరదాగా వుండేది. ఒక కుక్కపిల్లని సంపాదించమని నన్ననేకసార్లు వేడుకొంది. కాని ఉద్యోగం పనిలోందర్లో అస్తమానం వుండడంచేత ఎప్పటికప్పుడు నేనీసంగతే మరచిపోతూ వుండేవాణ్ణి. ఆఫీసునుండి యింటికి వచ్చిన వెంట

నే మాఆవిడ " కుక్కపిల్ల సంగతి కనుక్కొన్నా రా " అని ప్రతిరోజూ నన్ను అడగటం. " అయ్యో ! మరచిపోయాను రేపు తప్పకుండా కనుక్కొంటాను. " అని నేను జవాబియ్యడం. " అస్తమానం మరచిపోవడమేనా ? " అంటూ మాఆవిడ ఒక్క మొహంపెట్టుకొని నిరుత్సాహంతో వుండడం ఇది మాయిద్దరి అవస్థను ప్రతీసాయంత్రం నేను యింటికి వెళ్ళిన తర్వాత.

ఆరోజున శనివారం రోజూ సంగతే జరిగింది ఆరోజునకూడా.

" ఏమండీ రేపు ఆదివారం. మీకు ఆఫీసు లేదు. పని తొందర ఏమీ వుండదు. రేపు తప్పకుండా కుక్కపిల్ల సంగతి కనుక్కొని వీలైతే దానిని తీసికొనివచ్చే యేర్పాటుకూడా రేపే చేయించండి, " అని నాకేసి దీనంగాచూస్తూ అంది మాఆవిడ.

" ఔను రేపు పని యేమీలేదు. రేపు తప్పకుండా కనుక్కొంటాను లే సంగతి " అని ఆమెను బుజ్జగిస్తూ అన్నా.

మర్నాడు పుదయం ప్యూనుని మాస్నేహితుడొకని దగ్గరకు పంపించి ఒక కుక్కపిల్లను అడిగి తెమ్మన్నాను. నాకు అతను ఇస్తానన్నది అతనియొక్క మరదలు తీసికొనివెళ్ళిపోయినదని నాకు వార్తనంపుతూ క్షమించమని మాప్యూన్ ద్వారా కబురు పంపించాడు. ఈసంగతి మాఆవిడకు తెలిసిన వెంటనే ఎంతో విచారించింది ఎందుచేతనంటే ఇదివరకునుండీ మాస్నేహితుడు మాకొక కుక్కపిల్లని ఇస్తానని చెప్పి ఇప్పుడు లేదని కబురు పంపించినందుకు. ఎలాగైతేనేమి కొంత సేపటికి ధైర్యం తెచ్చుకొని నాతో సంభాషించడం మొదలు పెట్టింది.

" మళ్లా మీస్నేహితుని కుక్కపిల్లలను పెట్టేవరకూ మనం వూరుకోవలసిందే నాండి ?"

" అప్పటివరకూ ఓపికపట్టి వూరుకుంటే మంచి జాతైన కుక్క పిల్లను సంపాదించవచ్చు. ఈలోపున తొందరపడితే జాతితక్కువదే దొరుకుంది. "

" ఐతే ఇంకా ఎంతకాలం మనం ఇలావూరుకోవడం ? "

" సుమారు యింకొక సంవత్సరం వూరుకుంటే మంచిది దొరుకుతుంది. "

" అమ్మో ! ఇంకొక ఏడాదే !

" ఉన్నసంగతి చెప్పాను. తర్వాత నీయిష్టం"

" అందాకా ఒకదాన్ని సంపాదిద్దురూ. ఈ ఏడాది దానితో కాలక్షేపం చేసి తర్వాత-"

" ఒద్దు అలాంటిపట్టు పట్టకు. యిప్పుడు మనం ప్రయత్నిస్తే జాతితక్కువవే దొరుకుతాయి. వాట్లతో మనం తంటాలుపడలేము. అయినఆలశ్యం ఎలాగా అయింది. ఇంకొక్క ఏడాది. కళ్లుమూసుకుంటే గిర్రునతిరిగి వస్తుంది. తొందరపడకు."

" ఎప్పుడూ ఇంతేనండి మీరు. అసలు మనస్సులో అదిచెప్పేదీ నేను చేసేవాణ్ణినా ? అని వున్నప్పుడు నేనేం చెయ్యగలను ? మీరు ఆఫీసుకు వెళ్ళినప్పుడు ఆకుక్కపిల్లతోటి ఆడుకుంటూ కాలక్షేపం చేద్దామని ఎంతో సరదాగా వుండేకదా అనుకుంటున్నాను. ఆడవాళ్ళు ఒక వస్తువుకోసం ఎంత సరదాపడి అదికావాలని అడుగుతారో మగవాళ్ళు ఏమీ ఆలోచించరు. ఇంతకీ మిమ్మల్ని అనవలసిన పనేముంది లెండి! "

" సరే కోపగించకు. ఏదో ఒకపిల్లను సంపాదిస్తానులే ఈవేళ. వూరుకో. " అంటూ డాబా

లోనికి పోయి పచారుచేస్తూ వున్నాను.

ఇంతట్లోకి "ఏమండోయ్. మనపుణ్యంకొద్దీ ఇప్పుడే ఒకబ్బి అమ్మతెచ్చాడండోయ్ రెండు కుక్కపిల్లల్ని. వాట్లనిమనం పెట్టుకుంటే ఎంతో బాగుంటుంది. ఇదిగో చూడండీ" అంటూ రెండు చేతులలోనూ రెంటిని పట్టుకొని డాబాలోకి పరుగెత్తుకొని వచ్చి, ఆపిల్లలని నాముందు దింపి, నాకేసి అతిఉత్సాహంతో చూడ్డం మొదలెట్టింది.

"అబ్బే మంచివికావుసుమా" అని అన్నా.

"ఏమీా అడ్డుపెట్టక ఈరెంటినీ కొనేద్దురూ" అంటూ నాచేతులు తన రెండుచేతులతోనూ పట్టుకొని నామొహంకేసి దీనంగా చూస్తూ ఉంది.

"సరే నీయిష్టంవచ్చినటూ కానీ" అని అన్నా. వెంటనే గబగబా గదిలోకి పరుగెత్తుకొనివెళ్లి నాకోటుజేబులో పరసుతీసి, ఒక ఐదురూపాయలనోటు తీసి, క్రిందికివెళ్ళి, వాట్లని అమ్మతెచ్చినవానికి ఆడబ్బు చెల్లించి మళ్ళాపైకి పరుగెత్తుకొని వచ్చింది కుక్కపిల్లలతో ఆడుకుందామన్న ఉద్దేశ్యంతో.

"ఇప్పుడు ఎంతఆనందంగా వుందనుకొన్నారునాకు!" అంటూ రెండుపిల్లల్ని ఎత్తుకొని ముద్దాడడం ప్రారంభించింది.

ఆరోజుమొదలు మాఆవిడ ఆరెండుకుక్కపిల్లల్ని తనబిడ్డలలాగే చూసుకొంటూ వుండేది. నేను వాటిసుకొనేటప్పుడు అవిఏమైనా అల్లరిచేస్తే వాట్లని ఏమైనా కసిరి విసుక్కుంటే, మాఆవిడకుఅదోవిధం అయిన విచారం వచ్చేది.

వాట్లకి తానుకాఫీత్రాగేటప్పుడు కాఫీపోసీ స్నానంచేసేటప్పుడు స్నానం చేయించి, భోజనం చేసేటప్పుడు భోజనంపెట్టి, టిఫీన్‌పెట్టి, తలదువ్వుకొనేప్పుడు వాట్ల ఒళ్ళంతాదువ్వి అమితప్రేమతో చూస్తూవుండేది. రాత్రి తనప్రక్కలోనే కూడా పడుకోపెట్టుకొనేది. ఇలావాట్లని బిడ్డలకన్న ఎక్కువగా చూచుకొని కాలక్షేపం చేస్తూ వుండేది.

ఇలావుంటూండగా అందులో మొగపిల్ల చచ్చిపోయింది. అనంతరం మాఆవిడ దానికోసం ఎంత చింతించిందో నేచెప్పలేను. రెండిటియందలిప్రేమ ఒక్కదానియందే చూపుతూ ఆమిగిలివున్న ఆడపిల్లనే అమితగా గారాబంతో పెంచుతూ వుండేది.

ఒక్క మూడుమాసాలలో పిల్లపెద్దదై పెంకిపనులు చెయ్యడం మొదలెట్టింది. ఒకరోజున దానిఅల్లరి సహించలేని నాకూ, దానిఅల్లరి అందంగాకనబడే మాఆవిడకూ చిన్న ఘర్షన కూడా జరిగింది.

"అబ్బ [illegible] వెధవకుక్క ప్రాణాలు కొరికేస్తోంది. ఎవరి[illegible] ఇచ్చేస్తే పీడ వదలిపోతుంది" అని కోపంతో అన్నా.

"అంత ప్రాణాలుకొరికే పనులుచేస్తోందండీ పాపం? అది చేసేపనులు ఎంతముద్దొస్తూవున్నాయో చూడండి. మీారుసంతోషించ లేకపోడం లేదుకదా ఇంకొకళ్ళని సంతోషించనివ్వరు కూడాను? దాన్నిమీారు ఎవళ్ళకేనా ఇస్తానన్నా నేనుమాత్రం ఇవ్వను నాముద్దులపిల్లని.

"ఏమిటీ వెధవగోడవంతాను? కాఫీ, ఉప్మా భోజనం పొట్టనిండా పెడుతూంటే తినికూర్చో లేక, నేను త్రాగుదామని దాచుకొన్న కాఫీ త్రాగేసి, టిఫిన్‌తినేసి, భోజనం చేస్తుంటే కలియబడ్డం నీకు సంతోషంగా వుందా? పోనీ యిన్ని


442

చేసి వూరుకుంటుందా ? పెంటలమీదకి, మొరుగు దొడ్లోకి పికార్లు మానలేదు. ఈవెధవపనులు నాకేమీ నచ్చలేదుసుమా."

"నచ్చకపోతే మాట్లాడక వూరుకోండి. నాకుమాత్రం నచ్చాయి."

అదిచేసే అల్లరికి మాత్రం మనస్సులో తిట్టుకుంటూ ఏదోవిధంగా కాలం గడుపుతూ వున్నాను. మాఆవిడకు అదంటే ఇంకాసంతోషమే.

ఇలావుంటూండగా ఒకరోజున మాఆవిడ స్నేహితురా లొకామె, ఆమెభర్తతోను, బిడ్డలతోను మాయింటికి వచ్చింది. మావూళ్ళో ఏవదో నుండి. ఇక మాకుక్కకి మాఆవిడ స్నేహితురాలియొక్క బిడ్డలతో ఉబుసుపోతూ వుండేది. వాళ్ళు ఎక్కడ అవతలకెడితే అక్కడ శుభ్రంచేసేసేది దాన్ని ఫలహారంచేస్తూ ఎన్నిఫలహారాలు పెట్టిన తృప్తిపడక ఇకంతాచూసి మాఆవిడకు దానిమీద కొంచెం అసహ్యం జనించింది. రెండుమూడు మాట్లు దాన్నిపట్టుకు చావమోదింది. మళ్ళాతాను చేసినపనికి విచారించి, మళ్ళీ దాన్ని బుజ్జగించింది. ఎలాగైనా ఇదివరకువున్నంత ప్రేమమాత్రం దానిమీదయిప్పుడులేదు.




ఇంకాకొన్ని చెడుపనులకు అదికారణం అవడంవల్ల దానియందుండే ప్రేమమరీ తగ్గింది మాఆవిడకు. రోజూ దానివెంట మాఇంట్లోకివచ్చే దానిభర్తలసంఖ్య అదిచేసే పనులు చూచేసరికి మాఆవిడ మనస్సు మరీ తిరగడం మొదలెట్టింది.

ఒకనాటిరాత్రి మేము; మాఇంటికి వచ్చిన చుట్టాలు భోజనం చేస్తున్నాం. ఎక్కడనుంచివచ్చారో మాకుక్కతోటి రెండు కుక్కలు. మూడూ మావిస్తట్లో కలియబడి అన్నం ఎత్తుకుపారిపోయాయి. తక్షణం ఎక్కడలేని కోపం

వచ్చింది మాఆవిడకు మేమిచ్చే విందునంతనూ పాడుచేసిన తనకుక్కమీదను, అది తనవెంటతీసికొనివచ్చిన దానియిద్దరి స్నేహితుల మీదను. వెంటనే పీటమీదనుంచిలేచి, పేపబెత్తంతీసి గబగబా ఆకుక్కవెంట పరుగెత్తుకొని వెళ్ళి మాకుక్కను చావమోదింది. దానిస్నేహితులనుమాత్రం ఏమీఅనలేదు అలాగెందుకు చేసావని నేనడిగితే మనవస్తువు మంచిది కాకపోయినప్పుడు, ఇతర్లని ఎందుకు నిందించడం ? శిక్షించడమూను ? అని అంది.

మారుచటి రోజునుంచి ఆకుక్క మాయింటికివస్తే, చావమోది, అవతలకిగెంటి సంగతంతా చూచి " అదేమిటని " నేనడిగితే " వెధవకుక్కమంచిదికాదు. తినివుండలేక వెధవపనులన్నీ చేస్తోంది. యిది మనయింట్లో వుండడానికితగదు" అని అంది.

" నేనుచెప్పినప్పుడు విన్నావుకావు. జాతితక్కువ వాట్లని, మనుష్యులనైతేనేమి జంతువలనైతేనేమి, తీసికొనివచ్చి, ఆదరణచూపితే, అనహ్యంపనులు చెయ్యడమే కాకుండా వాళ్ళని పోషించే వాళ్ళకు కీడుకలిగించాలని, నష్టాలుకలుగజేయాలనే తలుస్తారు. కనుక జాతితక్కువవాట్లని చేరతియ్యరాదు. తెలిసిందా ?" అనిఅన్నా.

" ఇప్పుడు బాగా తెలిసింది లెండి. " అని అంది.

" మంచిజాతైనకుక్క మాస్నేహితుని వద్దవుంది అది పిల్లలని పెట్టాక ఒకపిల్లని తీసికొని వస్తానులే. దాన్ని పెంచుకొందాం. "

" ఒద్దుబాబూ ! దీనితో పడ్డాం చిక్కులన్నీ, ఇంకా దానితో పడ్డం తరువాయుందా ? అక్కర్లేదు. కుక్కా వద్దు. పిల్లీవద్దు. ఏదో వినోదినీ, చిత్రగుప్త, నెరజాణ లాంటి పత్రికలు కొంటే, మీరుఆఫీసుకు వెళ్ళినతర్వాత వాట్లని చదువుతూ మీరుమళ్ళా ఇంటికివచ్చే వరకూ కాలక్షేపం చేస్తాను. " అని గట్టిగా అంది.

" అలాగే " అని వూరుకొన్నా.

" మాఆవిడ కుక్కపిల్ల సరదా ఇలాగ తీరిందా! " అని అనుకొని ఆశ్చర్యపడ్డా.

# ప్రేమానుబంధం.

యర్రంశెట్టి సత్యనారాయణమూర్తి.

శ్రీరామపురం చిన్న అగ్రహారం. చిన్నదైతేనేం ! యింటికి యిద్దరు యజమానులు, వీధికి పది కక్షలు గలిగి గ్రామం గొప్పపార్టీలతో తులతూగుతూ చక్కని కాలవగట్టున అలరారుతూవుంది. ఊళ్ళోఉన్నవాట్లో నూటికి తొంభైతొమ్మిది నియోగికొంపలే ! అందులో కాస్త చెప్పుకోతగ్గ కుటుంబం గుమ్మళ్ళవారిది. ప్రస్తుతం వెంకటేశ్వరభుక్త ఆకుటుంబానికి పెద్దని చెప్పొచ్చు. భుక్తకు తన తాతలనాటినుండి చేస్తున్న కరిణీకంఅంటూ ఉంది. దానివల్ల అతడేలా లేకన్నా పాలీనా ఎనభై గరిశెలపండే భూవసతి సంపాదించాడు. సిరికి తగ్గాసంపద ఉంటేనేగాని యింటికి శోభలేకన్నా లోటేమీ లేకుండా, భుక్తకొక పుత్రుడుద్భవించాడు. ఆపుత్రరత్నానికి " రమణారావు " అని నామకరణంచేశారు.

కరణంగారి యింటిపొరుగునే నివసిస్తు సుమారొక పాతిక సంవత్సరాల నుంచీ విశ్వేశ్వరావనే ఆ

444